ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



శవ'పరీక్ష'



అయిన వారు చనిపోయి
కుంటుంబ సభ్యులు ఆవేదనలో ఉంటే.. శవపరీక్ష కోసం అంతకుమించిన యాతన అనుభవించాల్సి వస్తోంది. జిల్లాలో మరణాలు సంభవించినప్పుడు పోస్టుమార్టం అవసరమైతే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కేవలం సిర్పూర్(టి), ఆసిఫాబాద్‌లోనే పోస్టుమార్టం కేంద్రాలు ఉండడంతో ఆయా కేంద్రాలకు రావాలంటే మిగతా మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పుట్టెడు దుఃఖంలో పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని తీసుకెళ్లాల్సి వస్తోంది. తిరిగి పోస్టుమార్టం అనంతరం ఇంటికి తీసుకెళ్లే సరికి ఎంతో సమయం పడుతోంది. ఇలా జిల్లాలోని ప్రజలు సమీపంలో పోస్టుమార్టం కేంద్రం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- పుట్టెడు దుక్కంలోనూ తప్పని నిరీక్షణ
- జిల్లాలో సిర్పూర్(టి), ఆసిఫాబాద్‌లోనే శవపరీక్ష కేంద్రాలు
- దూరభారంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

వాంకిడి, మార్చి 12: జిల్లాలో హత్యలు, ఆత్మ హత్యలు, ప్రమాదాలు, అనుమానాస్పద స్థితిలో మృతిచెందితే శవపరీక్ష చేయించేందుకు బాధిత కుటుంబ సభ్యులకు కష్టాలు తప్పడంలేదు. నిరుపేద లకు రానుపోను వాహన ఖర్చులతోపాటు శవపరీక్ష సమయంలో వైద్యసిబ్బందికి ఇచ్చే ఖర్చులు తలకు మించిన భారం అవుతోంది. మారుమూల గ్రామాల నుంచి శవపరీక్ష కోసం సిర్పూర్(టి) కు వెళ్లాలంటే ఆ ప్రాంత ప్రజలకు రానుపోను 100కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. అదే ఆసిఫాబాద్ వెళ్లా లంటే ఈ ప్రాంతం వారికి రానుపోను 30 నుంచి 40 కిలోమీటర్లు ప్రయాణించాల్సి రావడం, తీరా వెళ్లాక అక్కడ గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. అను కోకుండా సాయంత్రం 6గంటల తరువాత శవపరీక్ష కోసం వెళ్తే మరుసటి రోజు వరకు మృతుడి బంధువు లు వేచి ఉండాల్సి ఉంటుంది. మృతదేహాలను మార్చురీకి తరలించే వాహనాలకు సాధరణంగా అధిక డిమాండ్ ఉంటుంది. దూరం ఎక్కువయితే ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. శవపరీక్ష పూర్తి చేసుకొని వచ్చేసరికి ఎక్కువ సమయం పడు తుండడంతో అంత్యక్రియలకు ఆలస్యం అవుతుంది. ఇది బాధిత కుటుంబాలకు మరింత ఆవేదన కలిగిస్తోంది.

ఏజెన్సీ ప్రాంత వాసులకు తప్పని ఇబ్బందులు..

ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని ఏజెన్సీ మండ లాలు లింగాపూర్, జైనూర్, సిర్పూర్(యు) నుంచి పోస్టుమార్టం కోసం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు సివిల్ ఆసుపత్రికి వెళ్లాలి. ఈ మండలాల ప్రజలు ఉట్నూర్ సామాజిక ఆసుపత్రికి వెళ్లాలంటే 50కిలో మీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. రెబ్బెన, వాంకి డి, కెరమెరి, తిర్యాని మండలాల నుంచి పోస్టు మార్టం కోసం ఆసిఫాబాద్ సామాజిక ఆసుపత్రికి తీసకు వెళ్లాలంటే 30 నుంచి 40 కిలోమీటర్లు దూర భారం అవుతుంది. వాంకిడి పాత తాలుకా కేంద్రం ఉన్న పుడు వాంకిడి ఆసుపత్రిలోనే పోస్టుమార్టం కేంద్రం ఉండేది. మండ లాల ఏర్పాటు తరువాత ఇక్కడి నుంచి పోస్టుమార్టం కేంద్రాన్ని తీసివేశారు. జిల్లాలోని పలు మారుమూల మండలాలకు సీహెచ్ సీ సౌకర్యం కల్పించి శవపరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాధిత కుటుంబాలకు ఇబ్బందులు తప్పుతాయి.

సిర్పూర్(టి) నియోజకవర్గం ప్రజలకు ఇబ్బందులే..

సిర్పూర్(టి) నియోజకవర్గంలోని దహెగాం, బె జ్జూర్, చింతలమానేపల్లి, పెంచికల్‌పేట్, కౌటల మం డలాల మారుమూల ప్రాంతాల నుంచి సిర్పూర్ (టి) మార్చురీకి వెళ్లాలంటే దాదాపు 100కిలోమీటర్లు దూరం అవుతుంది. రానుపోను 200కిలోమీటర్లు ప్ర యాణించాల్సి వస్తుంది. మృతదేహాలను తీసుకెళ్లేం దుకు ప్రైవేటు వాహనాలవారు ఎక్కువ డబ్బులు డిమాండ్ చేయడం, మార్చురీలో సకాలంలో పోస్టు మార్టం జరగకపోవడంతో ఒకపక్క శవపరీక్ష కోసం నిరీక్షించడమే కాకుండా ఆర్థికభారంతో నిరుపేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి.


వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రి

శవపరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలి
బండే తుకారాం, మాజీ సర్పంచు, వాంకిడి



జిల్లాలోని కౌటాల, జైనూర్, వాంకిడి మండలాల్లో శవపరీక్ష కేంద్రం ఏర్పాటు చేస్తే సమీప మండలాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. కౌటాలలో శవపరీక్ష ఏర్పాటు చేస్తే చింతలమానేపల్లి, బెజ్జూరు, పెంచికల్‌పేట మండలాల వారికి దూరభారం తగ్గుతుంది. అదేవిధంగా వాంకిడి, జైనూర్ లలో ఏర్పాటు చేస్తే ఏజెన్సీ గ్రామాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. పాత తాలుకా కేంద్రం ఉన్నప్పుడు వాంకిడిలో శవపరీక్ష కేంద్రం ఉండేది. మండలాల ఏర్పాటు తరువాత ఇక్కడి నుంచి తీసివేశారు. బాధితులకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం శవపరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

అధిక ఉష్ణోగ్రతల ప్రభావంపై రైతులకు అవగాహన


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

సిర్పూరు(టి), మార్చి 12: మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు రైతులకు వివిధపంటలపై అవగాహన కల్పించారు. మామిడి పిందెలు రావటం, అధిక ఉష్ణోగ్రతవల్ల పంటల ప్రభావంపై వివరించారు. అదేవిధంగా రైతు భరోసా, రైతుబీమా, ఇతర వాటిపై క్లుప్తంగా వివరించారు. సమస్యలుంటే నేరుగా తమ దృష్టికి తీసుకరావొచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి రావూరి శ్రీనివాస్‌రావు, కాగజ్‌నగర్ ఏడీవో మనో హర్, సిర్పూరు(టి) వ్యవసాయశాఖ అధికారి మధులత, హెచ్‌ఈవో శాంతి ప్రియ, ఏఈవోలు డి కవిత, శ్రీనివాస్, శోభ, నేహతబుస్సుం, మండలంలోని రైతులు, ఎరువులు దుకాణ యాజమానులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా అధికారి రావూరి శ్రీనివాస్ లోన్‌వెల్లి గ్రామంలోని ఎరువులు దుకాణాన్ని తనిఖీ చేశారు. నిల్వ ఉన్న ఎరువులు స్టాక్ తదితర వాటిపై వాకబు చేశారు. అధిక ధరలకు మందులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మూడో ట్రాక్‌ను ప్రారంభించిన పీఎం మోదీ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

కాగజ్‌నర్, మార్చి 12: మాకుడి-సిర్పూరు స్టేషన్ల మధ్యపూర్తైన మూడో ట్రాక్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మంగళవారం వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ 3వరైల్వేలైన్‌వల్ల రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులుండవన్నారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డీఈవో

కాగజ్‌నగర్, మార్చి 12: కాగజ్‌నగర్ మండలం సార్సాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం డీఈవో అశోక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వార్షికపరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు చక్కటిమార్కులు తెచ్చుకునేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాకు మంచి పేరు తీసుకరావాలన్నారు. సమావేశంలో ప్రధానోపాధ్యా యుడు సత్యనారాయణ, సమగ్రశిక్ష కోఆర్డినేటర్ కటుకం మధూకర్, ఉప్పలేటి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నగేష్ కుమార్ పాల్గొన్నారు.

15న క్రీడాపాఠశాల ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 12: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాస్థాయి గిరిజన ఆదర్శ బాలికల క్రీడాపాఠశాల చివరిదశ ప్రవేశ ఎంపిక పోటీలు ఈనెల15న నిర్వహించనున్నట్లు డీడీ రమాదేవి తెలిపారు. ఆసిఫాబాద్ పట్టణంలోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడాపాఠశాలలో ఈ ఎంపికపోటీలను నిర్వహిస్తామన్నారు. మిగతావివరాల కోసం జిల్లాక్రీడల అధికారి మీనారెడ్డి 9440010453 నెంబరుకు సంప్రదించాలని తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి, అధికారులు

ఆసిఫాబాద్, మార్చి 12: రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్రఎన్నికల ప్రధానఅధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అద నపు ఎన్నికలఅధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా అన్నిజిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటిపొరపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల ప్రవ ర్తన నియమావళి ప్రకారం జిల్లాలో పూర్తిస్థాయి బందోబస్తు, నిఘా ఏర్పాటుచేయాలన్నారు. చెక్ పోస్టులఏర్పాటు, ప్రత్యేకబృందాల నియామకం తదితర అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా అదనపుకలెక్టర్ దీపక్‌తివారి మాట్లా డుతూ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్‌విధులను కేటాయించేందుకు అధికారుల వివరాలు సేకరించి ఎన్‌ఐసీ పోర్టల్‌లో నమోదు చేశామన్నారు. సమావేశంలో అదనపుకలెక్టర్ దాసరివేణు, డీఆర్వో లోకేశ్వర్‌రావు, కాగజ్‌నగర్ ఆర్డీవో కాశబోయిన సురేష్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి


అధికారులను నిలదీస్తున్న ఖమాన ఎంపీటీసీ ప్రవీణ్

వాంకిడి, మార్చి 12: అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంగా పనిచేయాలని ఎంపీపీ ముండె విమలా బాయి, జడ్పీటీసీ అజయ్ కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో చేపడుతున్న అభివృద్ధిపనుల ప్రారంభంలో అధికారులు సభ్యులకు సమాచారం అందించక పోవడం సరైంది కాదన్నారు. వేసవికాలం ప్రారంభం కావడంతో గ్రామాల్లోనీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు మండల సమావేశాలకు గైర్హాజరవుతున్న అధికారులపై చర్యలకు కలెక్టర్‌కు నివేదికలు పంపించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధశాఖల అధికారులు తమతమ నివేదిక లను చదివి వినిపించారు. ఖమాన గ్రామంలోని ఒకకాలనీలో మిషన్‌భగీరథ నీరు రావడంలేదని ఎంపీటీసీ ప్రవీణ్ పేర్కొన్నారు. తనఐదేళ్ల పదవీకాలంలో ప్రతిసర్వసభ్య సమావేశంలో ఈఅంశాన్ని లేవనెత్తినప్పుడు చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పడమేతప్ప నేటివరకు సమస్యకు పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో మండలపరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. సమావేశానికి పీఏసీఎస్‌చైర్మన్ జాబిరెపెంటు, వైస్ ఎంపీపీ రాజ్ కుమార్, తహసీల్దార్ రోహిత్, ఎంపీడీవో వీవీ వరలక్ష్మి, నాయబ్ తహసీల్దార్ శ్రావణ్, ఎంఆర్ఐమాజీద్, ఎంపీవో ఖాజాఅజీజోద్దిన్ పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి సేవాసదన్ వార్షికోత్సవం

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 12: పట్టణంలోని సాయినగర్‌లోని సత్యసాయి సేవాసదన్ 9వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నగర సంకీర్తన, పతావిష్కరణ, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం సామూహిక భజన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు, భక్తులు పాల్గొన్నారు.

108లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం

వాంకిడి, మార్చి 12: పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను 108లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రసవించింది. మండలంలోని సడక్‌గూడ గ్రామానికిచెందిన సీడాం మెంగుబాయి(22) మంగళశారం తెల్లవారుజామున పురిటినొప్పులు వస్తుండడంతో 108లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ అవడంతో సిబ్బంది ప్రసవం చేశారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని మెరుగైనవైద్యం కోసం వాంకిడి వైద్యశాలకు తరలించినట్లు 108సిబ్బంది తెలిపారు.

సంక్షిప్త సమాచారం..

ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ మున్సిపల్‌పరిధిలో ఓపెన్ జింలు, సులభ్ కాంప్లెక్స్‌లు, పార్కింగ్‌స్థలాలను ఏర్పాటు చేయాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ భుజంగరావుకు డీవైఎఫ్‌నాయకులు కార్తీక్, నిఖిల్ వినతిపత్రం అందజేశారు.

-జిల్లాసంక్షేమాధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన భాస్కర్‌ను మంగళవారం జిల్లా పద్మశాలి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. సంఘం జిల్లాఅధ్యక్షుడు ఇరుకుల్ల ఆంజనేయులు, శ్రీనివాస్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో 40మందిభక్తులు 41రోజుల మండల దీక్షను స్వీకరించారు. కార్యక్రమంలో అలయకమిటీ సభ్యులు వివేక్, డాక్టర్ రమేష్, వెంకన్న, శ్రీనివాస్, డాక్టర్ మధు, నారయణమూర్తి భక్తులు పాల్గొన్నారు.

సిర్పూరు(టి): మండలకేంద్రం నుంచి మంగళవారం పేదరికనిర్మూలన నిరుద్యోగ పాదయాత్రను రాష్ట్రనాయకులు చంద్రగిరి సుదర్శన్ ప్రారంభించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సముచిత స్థానం కల్పించేందుకు, నిరుద్యోగ సమస్య పరిష్కరించేందుకు ఈ పాదయాత్ర చేపడుతున్నట్టు తెలిపారు.

-మండల కేంద్రంలోని ప్రభుత్వసామాజిక ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్య దర్శి ఉపేందర్ ఆధ్వర్యంలో కార్మికులు డాక్టర్ అనూషకు వినతిపత్రం సమర్పించారు.

చింతలమానేపల్లి: మండలంలోని కర్జెల్లి, రుద్రాపూర్ గ్రామాల్లో ఏఈవో విజయ్ రైతులకు పీఎంకిసాన్ ఈకేవైసీ చేయించారు. అర్హులైన ప్రతీరైతు ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. పీఎంకిసాన్ సమ్మాన్‌నిధి పథకంలో భాగంగా ఈకేవైసీచేస్తున్నట్లు ఏఈవో తెలిపారు. పూర్తి వివరాలకు రైతులుతమను సంప్రదించాలన్నారు. కొందరు రైతులకు కంటి స్కానింగ్ చేసి ఈకేవైసీ పూర్తి చేశారు.

కాగజ్‌నగర్: రాష్ట్ర విద్యుత్‌ఉద్యోగుల క్యాలెండర్‌ను మంగళవారం సిర్పూరు కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జీ రావి శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు.

వాంకిడి: మండలకేంద్రంలోని కేజీబీవీపాఠశాలలో చదువుకుంటున్న పది, ఇంటర్ విద్యార్థినులకు మంగళవారం పరీక్షలసన్నద్ధంపై ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుందిళ్లరమేష్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా



ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

ఆసిఫాబాద్, మార్చి 12: అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పెట్టాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి త్రివేణి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరిస్తూకేంద్రాలలో సీసీకెమెరాలు, బయోమెట్రిక్ పెట్టాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. వెంటనే దానిని ఉపసంహరించుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఒకపూట బడితోపాటు మే నెలంత సెలవులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనిచేయని సెల్‌ఫోన్లను తిరిగి తీసుకొని కొత్తట్యాబ్‌లను ఇవ్వాలని కోరారు. 24రోజుల సమ్మె హామీలను అమలు చేయాలని డిమాండ్‌చేశారు. అనంతరండిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లాసంక్షేమాధికారి భాస్కర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు గంగమణి, వనిత, వినోద, ఉమదేవి, శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు.

ఉపాధిహామీలో పనిచేయాలంటే ఈకేవైసీ తప్పనిసరి


తిర్యాణిలో ఉపాధిపనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో మల్లేష్

చింతలమానేపల్లి, మార్చి 12: కూలీలు ఉపాధిహామీలో పనిచేయాలంటే ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఏపీవో గోవర్ధన్‌సింగ్ అన్నారు. మండలంలోని రవీంద్ర నగర్-1,2, రణవెల్లి, జాజులగౌడగ్రామాల్లో ఉపాధిపనుల్లో భాగంగా 9.94లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డుపనులను మంగళవారం ఎంపీడీవో కె ప్రసాద్, ఏపీవో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిర్ణయించిన పనిని పూర్తిచేస్తే కూలీలకు రోజుకు రూ.270చెల్లిస్తామన్నారు. పనుల్లో నాణ్యత పాటించాలన్నారు.

తిర్యాణి: మండలంలోని ఆయాగ్రామాల్లో ఉపాధిహామీపథకం కింద కొనసాగుతున్న పనులను మంగళవారం ఎంపీడీవో మల్లేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని కూలీలు జాగ్రత్తలను పాటించాలన్నారు. కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్లను పంపిణీ చేస్తామన్నారు. ఉదయం 6నుంచి 10గంటల లోపు పనులు పూర్తిచేసుకోవాలని సూచించారు. అనంతరం నర్సరీలను సందర్శించి మొక్కలు ఎండకుండా జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. ఆయనవెంట ఎంపీవో సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి అంజన్న, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసులో ఇద్దరికి రిమాండ్

వాంకిడి, మార్చి 12: మండలంలోని గణేష్‌పూర్ గ్రామానికిచెందిన చిత్రం భీంరావును కులం పేరుతో దూషించి దాడిచేసినందుకుగాను అదేగ్రామానికి చెందిన షేక్‌అబ్దుల్, అతనితండ్రి షేక్ మహబూబ్‌ను మంగళవారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై సాగర్ తెలి పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గత ఫిబ్రవరి7న గణేష్‌పూర్ గ్రామంలోని షేక్‌అబ్దుల్ చికన్ దుకాణం పక్క నుంచి చిత్రం భీంరావు చేనుకు వెళ్తుండగా ఇద్దరు కలిసి తమకు రావాల్సిన డబ్బులు ఇవ్వలేదని భీంరావును కులం పేరుతో దూషించి కర్రతో దాడిచేశారు. కేసు నమోదు చేసి విచారణ జరిపి డీఎస్పీ సదయ్య ఆధ్వర్యంలో మంగళ వారం ఇద్దరిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై సాగర్ తెలిపారు.



హామీలను తప్పకుండా నెరవేరుస్తాం

- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య

మందమర్రి టౌన్, మార్చి 12: సింగరేణికార్మికులకు గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని ఏఐటీయూసీ రాష్ట్రఅధ్యక్షుడు సీతా రామయ్య తెలిపారు. మంగళవారం మందమర్రి ఏరియాలోని కేకే5 గనిపై నిర్వహించిన గేటు మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. తాము ఎన్నికై రెండునెలలు పూర్తి అయినప్పటికీ గుర్తింపు కార్మికహోదా పత్రాన్ని యాజమాన్యం ఇంతవరకు అందజేయ లేదన్నారు. వారం రోజుల్లో గుర్తింపుసంఘం ధ్రువీకరణ పత్రం ఇవ్వనట్లయితే కార్మికులతో కలిసి పోరాటాలు తప్పవని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రాంచికార్యదర్శి సలేంద్ర సత్య నారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బ్రాంచిఅసిస్టెంట్ సెక్రెటరీ సోమిశెట్టి రాజేశం, కేకే5 గని పిట్ సెక్రెటరి గాండ్ల సంపత్, కంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిరుద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం

శ్రీరాంపూర్, మార్చి 12: శ్రీరాంపూర్ ఆర్కే6 గనిలోని క్యాంటీన్‌లో పనిచేస్తూ ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న చిరుద్యోగికి గని ఉద్యోగులు ఆర్థికసహాయం చేశారు. క్యాంటీన్‌లో విధులు నిర్వర్తిస్తున్న మణెమ్మ కూతురు వివాహం కోసం ఆర్కే6 గని ఉద్యోగులు స్వచ్ఛందంగా రూ.52వేలు జమ చేశారు. ఆ మొత్తాన్ని గనిమేనేజర్ ఈ తిరుపతి చేతులమీదుగా మంగళవారం గని ఆవరణలో మణెమ్మకు అందించారు. కార్యక్రమంలో రక్షణాధికారి శ్రీనివాస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, ఇతర యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

మహిళల హక్కులే మా లక్ష్యం

- సేవా సమితి అధ్యక్షురాలు సవిత మనోహర్


సేవా సమితి సభ్యులతో సవితమనోహర్

మందమర్రి టౌన్, మార్చి 12: మహిళల సంక్షేమమే మా లక్ష్యమని మందమర్రి సేవాసమితి అధ్యక్షురాలు సవితామనోహర్ అన్నారు. మంగళవారం ఎల్లందు క్లబ్‌లో సేవాసమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటివరకు 10వేలమందికి ఉచిత ఉపాధిశిక్షణ ఇచ్చి వారి కాళ్లమీద వారిని నిలబడే విధంగా కృషి చేశామన్నారు. ప్రస్తుతం కూడా టైలరింగ్, బ్యూటీషియన్,అల్లికలతోపాటు కంప్యూటర్ తదితర శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నామన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ శ్రీవాణి, ట్రెజరర్ కవిత, కమిటీమెంబర్స్ సుజాత, ఊర్మిళ, సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

జైపూర్: మహిళలు చదువుకుంటేనే ఆర్థికంగా ఎదుగుతారని సింగరేణి సేవాసమితి అధ్యక్షురాలు భవానీబసివిరెడ్డి పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఎస్టీపీపీ టౌన్‌షిప్‌లో మహిళలకు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమాలను ఆమె జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే చేయలేనిది ఏమీ లేదన్నారు. అనంతరం బ్యూటీషియన్, టైలరింగ్‌లో శిక్షణతీసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ జీఎం బసివిరెడ్డి, స్రవంతివేణుగోపాల్, సంగీత జీఎస్ సింగ్, లలితకుమారిరామశాస్త్రి, పుష్పలతశ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.

అవగాహనతోనే క్యాన్సర్ నివారణ

శ్రీరాంపూర్, మార్చి 12: పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉంటేనే క్యాన్సర్‌ను నివారించవచ్చని శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి అన్నారు. శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలోని సీఈఆర్‌క్లబ్‌లో క్యాన్సర్, కిడ్నీ వ్యాధి నిర్ధారణ, నివారణ శిబిరం ఏర్పాటుచేయగా, సేవా అధ్యక్షురాలు రాధాకుమారితో కలిసి హాజరయ్యారు. ముందుగా కరపత్రాలు ఆవిష్కరించారు. అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకోసం వైద్యులు, వైద్యసిబ్బంది ఎంతో కృషి చేస్తున్నార న్నారు. క్యాన్సర్, కిడ్నీ వ్యాధుల నిర్ధారణ జరిగితే చికిత్స చేయడం చాలా సులభం అవుతుందన్నారు. ఎలాంటి చికిత్స అయినా సంస్థ ఖర్చులు భరిస్తుందని తెలిపారు. ఉద్యోగులు, వారి కుటుంబసభ్యుల ఆరోగ్యమే తమకు ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి బాజీ సైదా, ఎస్‌వోటు జీఎం పురుషోత్తమరెడ్డి, డీజీఎం (పర్సనల్) పి అరవిందరావు, శ్రీరాంపూర్, బెల్లంపల్లి డిప్యూటీ సీఎంవో డాక్టర్లు రమేష్ బాబు, శౌరి, మురళీధర్, లోక్‌నాథ్ రెడ్డి, సీనియర్ పీవో కాంతారావు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గనిలోని సమస్యలు పరిష్కరించండి

శ్రీరాంపూర్, మార్చి 12: ఆర్కేన్యూటెక్ గనిలోని సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఉపప్రధాన కార్యదర్శులు కె వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా అన్నారు. ఎస్‌డిఎల్ యంత్రాల ఆపరేటర్లకు పనిభారం పెరుగుతోందని, నాసిరకం ఆయిల్‌తో బ్రేకులు సరిగా పడక, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మెనూ ప్రకారం అల్పాహారం అందించాలని కోరారు. ఆయా సమస్యలు పరిష్కరించనిపక్షంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలి

శ్రీరాంపూర్, మార్చి 12: ఈనెల31నాటికి పెండింగ్‌ఫైల్స్ జీరో అయ్యేలా పని చేయాలని డీజీఎం(పర్సనల్) పి అరవిందరావు అన్నారు. మంగళవారం జీఎం కార్యాల యంలో పర్సనల్, గనుల, విభాగాలకు చెందిన అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జీతభత్యాల చెల్లింపు, అర్హతగల ఉద్యోగుల ప్రమోషన్‌పాలసీల అమలుకు పాటించాల్సిననిబంధనలు తెలుసుకోవాలన్నారు. రిటైర్డ్‌ఉద్యోగులకు అందాల్సిన బెనిఫిట్స్‌నుసకాలంలో చెల్లించాలన్నారు. గైర్హాజరయ్యే ఉద్యోగులకు కౌన్సెలింగ్ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్లు రాజేశ్వర్‌రావు, రాజు, రాజేష్, దేవేందర్‌రెడ్డి, సీనియర్ పీవోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రాట్యుటీపై సీలింగ్ ఎత్తివేయాలి

శ్రీరాంపూర్, మార్చి 12: గ్రాట్యుటీపై సీలింగ్ ఎత్తివేయాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జెశంకర్‌రావు సింగరేణియాజమాన్యాన్ని ఒక ప్రకటనలో కోరారు. ఈనెల7నగ్రాట్యుటీపై సీలింగ్‌నురూ.20లక్షలనుంచి రూ.25లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. దీనిని కోల్‌ఇండియాలో అమలుకు పూనుకున్నారని, సింగరేణిలో కూడా అమలు చేయాలని ఆయన కోరారు.

ఉచిత మస్టర్లతో సంస్థకు నష్టం

శ్రీరాంపూర్, మార్చి 12: గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల పేరుతో నాయకులు మస్టర్లు పడి పనులు చేయకుండా సర్ఫేస్‌లో ఉండడం, ఇంటికి పోవడం వల్ల సంస్థకు నష్టం జరుగుతుందని సీఐటీయూ నాయకుడు గుల్ల బాలాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాయకుల్లో చాలామందిఎక్కువ బేసిక్ ఉన్నవారేనని, దాంతో ఆర్థికంగా సంస్థపై భారం పడుతుందన్నారు. నాయకులు భూగర్భంలో పనిచేస్తేనే కార్మికులకష్టాలు తెలిసివస్తాయని, యాజమాన్యాన్ని ప్రశ్నించవచ్చని తెలిపారు.

శిక్షణ శిబిరాన్నిసద్వినియోగం చేసుకోవాలి: జీఎం

రెబ్బెన, మార్చి 12: సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్ స్కౌట్స్ అండ్‌గైడ్స్ ప్రథం సోపాన్ క్యాంపును బెల్లంపల్లి జీఎం డి రవిప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సేవ, దేశభక్తి, క్రమశిక్షణ పెంచుకునేందుకు స్కౌట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గోలేటి స్కూల్ విద్యార్థులు ముగ్గురు రాష్ట్రపతి అవార్డులు, 12మంది గవర్నర్ అవార్డును అందుకోవటం అభినందనీయమన్నారు. సమావేశంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ప్రధానోపాధ్యాయుడు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగులకు సంక్షేమ ఫలాలు

శ్రీరాంపూర్, మార్చి 12: సింగరేణి ఉద్యోగులకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందిస్తామని ఉప ముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లో సింగరేణి కోసం నిర్మించనున్న విశ్రాంతి భవన నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సీఎండీ బలరాం, మంత్రులు మంత్రి పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, మక్కాన్‌సింగ్, ప్రేమ్‌సాగర్‌రావు, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో అలసత్వం వద్దు

జైపూర్, మార్చి 12: నర్సరీలో చేపడుతున్న మొక్కల పెంపకంలో అలసత్వం ప్రదర్శించ వద్దని ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు. మంగళవారం టేకుమట్ల గ్రా మంలోని నర్సరీని, పారిశుధ్య పనులను పరిశీలించారు.

గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన

కాసిపేట, మార్చి 12: దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ పరిసర ప్రాంత పరిధిలోని గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్న దని కంపెనీ ప్రెసిడెంట్ సత్యవ్రత్ శర్మ, యూనిట్ హెడ్ మహేంద్రప్రతాప్‌జోషి అన్నారు. రూ. 1.55 కోట్ల సీఎస్ఆర్ నిధులతో పనులు చేపడుతున్నామని తెలిపారు.

లయన్స్‌క్లబ్‌కు 18 అవార్డులు

ఏసీసీ, మార్చి 12: మంచిర్యాల లయన్స్‌క్లబ్ ఆధ్వ ర్యంలో 2024-25 సంవత్స రానికి గాను జూలై నుంచి ఫిబ్రవరి వరకు నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాల కు గాను 18 అవార్డులు వచ్చినట్లు క్లబ్ రీజియన్ చైర్‌పర్సన్ లయన్ సుగుణాకర్‌రెడ్డి తెలిపారు. మంగళ వారం మంచిర్యాలలో నిర్వహించిన ప్రాంతీయ సదస్సులో ఈ అవార్డులను అందజేశారు. ఉత్తమ అధ్య క్షుడిగా బాలాజీ, కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, కోశాధికారిగా రామస్వామి, రీజియన్‌లో ఉత్తమ క్లబ్ మంచిర్యాల లయన్స్‌క్లబ్ , ఉత్తమ జిల్లా చైర్మన్‌గా మధుసూదన్‌రెడ్డి, వర ప్రసాద్, శ్రీనివాస్, వినయ్‌కు మార్, వీరస్వామి, హన్మంతరావు తదితరులు అవార్డులు అందుకున్నారు.

ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

తాండూర్, మార్చి 12: ఇంటి పన్నులను ప్రజలు సకాలంలో చెల్లించాలని తాండూర్ గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. ఇంటిం టికీ వెళ్లి ఇంటి పన్నులను వసూలు చేశారు.

మండలాధ్యక్షులపై అవిశ్వాసాలు పెట్టొచ్చు

- నోటీసులు ఇచ్చే అధికారం ఆర్డీవోలకు ఉంది
- హైకోర్టు స్పష్టీకరణ .. పలువురి దావాల కొట్టివేత

హైదరాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు వ్యతిరేకంగా వచ్చిన అవిశ్వాస తీర్మానాలపై సమావేశాలు నిర్వహించే అధికారం ఆర్డీవోలకు ఉందని హైకోర్టు తేల్చిచెప్పింది. పలు మండలాల అధ్యక్షులు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేసింది. తమకు వ్యతిరేకంగా అవిశ్వాస సమావేశాలు నిర్వహించేలా ఆర్డీవోలు నోటీసులు జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ.. యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ ఎంపీపీ ఉమాదేవి, రామన్నపేట్ ఎంపీపీ జ్యోతి, మద్నూర్ ఎంపీపీ లక్ష్మీబాయి, రామారెడ్డి ఎంపీపీ దశరథ్‌రెడ్డి, వరంగల్ జిల్లా గీసుకొండ ఎంపీపీ సౌజన్య, రంగారెడ్డి జిల్లా మర్రిగూడ ఎంపీపీ మోహన్‌రెడ్డి, సరూర్‌నగర్ ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి, నల్లగొండ జిల్లా చండూర్ ఎంపీపీ పల్లె కల్యాణి, కరీంనగర్ జిల్లా రామడుగు ఎంపీపీ కలగంటి కవిత, ఆదిలాబాద్ జిల్లా ఏలూరు సారంగాపూర్ మండల ఉపాధ్యక్షుడు, జనగాం జిల్లా మల్యాల ఎంపీపీ విమల, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ఎంపీపీ సువర్ణ, డిచ్‌పల్లి ఎంపీపీ శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలానికి చెందిన సుజాత, ప్రభాకర్ తదితరులు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. ఆర్డీవోల నుంచి తమకు అవిశ్వాస నోటీసులు అందాయని, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 263 ప్రకారం ఆ నోటీసులు ఇచ్చే అధికారం ఆర్డీవోకు లేదని పేర్కొన్నారు. ఈ నోటీసులను కొట్టివేయాలని కోరారు. విచారణ చేపట్టిన జస్టిస్ కే శరత్ ధర్మాసనం నోటీసులు జారీ చేసే అధికారం ఆర్డీవోలకు ఉందని తెలిపింది. సాంకేతిక కారణాలు చూపించి అవిశ్వాసాన్ని తప్పించుకోలేరని పేర్కొంది.

గుదిబండగా కరెంటు ఒప్పందాలు

ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్తును వాడకున్నా.. రూ.వందల కోట్లలో బిల్లుల బకాయిలు.. న్యాయ విచారణకు సర్కారు నిర్ణయం

- జస్టిస్ నర్సింహారెడ్డితో కమిషన్
- యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్లపైనా విచారణ



హైదరాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): గుదిబండగా మారిన ఛత్తీస్‌గఢ్ కరెంటు ఒప్పందాల దుమ్మును దులపాలని రేవంత్‌రెడ్డి సర్కారు నిర్ణయించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటును కొనుగోలు చేయకున్నా.. ప్రస్తుతం ఒక్కయూనిట్ సరఫరా లేకున్నా.. వేల కోట్లలో బిల్లులు కట్టాల్సి రావడంపై న్యాయ విచారణకు ఆదేశించింది. ఇందుకోసం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డితో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అంతేకాదు.. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్లపైనా ఈ కమిషన్ విచారణ జరుపుతుంది.

ఇదీ ఛత్తీస్‌గఢ్ కరెంటు కథ?

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక.. విద్యుత్తు అవసరాలను తీర్చాలనే ఉద్దేశంతో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం 2015 సెప్టెంబరు 22న ఛత్తీస్‌గఢ్‌లోని 1,000 మెగావాట్ల మార్వా ప్లాంట్ నుంచి 12 ఏళ్ల పాటు విద్యుత్తు కొనుగోలుకు ఒప్పందాలను కుదుర్చుకుంది. ఈ మేరకు పీపీఏ కింద తెలంగాణ డిస్కమ్‌లు, సీఎస్‌పీడీసీఎల్(ఛత్తీస్‌గఢ్) ఒప్పందాలపై సంతకాలు చేశాయి. అప్పట్లోనే విద్యుత్తు ఉద్యోగుల జేఏసీ అభ్యంతరాలు వ్యక్తం చేసినా.. ప్రభుత్వం కౌంటర్ సమర్థనలను చేయిస్తూ.. ముందుకెళ్లింది. ఇక ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు సరఫరాకు వీలుగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్(పీజీసీఐఎల్)తోనూ ఒప్పందం చేసుకుంది. ఇప్పుడు ఛత్తీస్‌గఢ్ కరెంటును కొనుగోలు చేయకపోవడంతో.. పెనాల్టీ కింద రూ.300 కోట్లను పీజీసీఐఎల్‌కు చెల్లించాలని కేంద్ర విద్యుత్తు నియంత్రణ మండలి(సీఈఆర్‌సీ) ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు.. బకాయిల పేరుతో మార్వా ప్లాంట్ నుంచి విద్యుత్తు సరఫరా జరగకున్నా.. పాయింట్ ఆఫ్ కనెక్షన్ చార్జీలు(పీవోసీ) రూపంలో ఏటా రూ.400 కోట్ల నుంచి రూ.450 కోట్లను చెల్లించాల్సి వస్తోంది. స్థిర చార్జీల భారం కూడా తెలంగాణ డిస్కమ్‌లను వీడడం లేదు. 2020-21లో రూ.828.13 కోట్లు, 2021-22లో రూ.394.98 కోట్ల మేర స్థిరచార్జీలను చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తం కాస్తా లేట్‌పేమెంట్‌తో కలుపుకొని రూ.3,576.89 కోట్లకు పెరిగినట్లు ఛత్తీస్‌గఢ్ చెబుతుండగా.. అది కేవలం రూ.2,100 కోట్లేనని తెలంగాణ డిస్కమ్‌లు వాదిస్తున్నాయి. కరెంటు బిల్లుల బకాయిలున్నాయంటూ రెండేళ్ల క్రితమే ఛత్తీస్‌గఢ్ కరెంటు సరఫరా నిలిచిపోయింది. నిజానికి తెలంగాణ డిస్కమ్‌లు 2021-22లో 1,631 మిలియన్ యూనిట్లు(కేవలం 19%) కొనుగోలు చేశాయి. 2022-23 ద్వితీయార్థంలో 2,713 మిలియన్ యూనిట్ల(31%) విద్యుత్తును కొనాలని అంచనాలు వేసినా.. ఆ పరిస్థితి లేదని తేలిపోయింది. 2023-24లో 78% విద్యుత్తు కొంటామనే అంచనాలున్నాయి. ఛత్తీస్‌గఢ్ డిస్కమ్‌లు బకాయిల పేరుతో ఆ మేరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేశాయి. రెండేళ్లుగా కరెంటు సరఫరా లేకున్నా.. 12 ఏళ్ల పాటు విద్యుత్తు కొనుగోలు ఒప్పందం బూచీగా ఇప్పుడు తెలంగాణ డిస్కమ్‌లపై భారం పడే ప్రమాదం ఉంది. ఒప్పందంలో ఇంకా ఆరేళ్లు మిగిలే ఉన్నాయి. పీపీఏ ఒప్పందం ప్రకారం విద్యుత్తును కొనకుంటే.. ఛత్తీస్‌గఢ్ డిస్కమ్‌లు ఆ కరెంటును ఓపెన్‌యాక్సెస్‌లో విక్రయించుకోవచ్చు. ఒకవేళ తెలంగాణ ఒప్పందం కంటే.. ఓపెన్‌యాక్సెస్ విక్రయం తక్కువ ధరలో ఉంటే.. ఆ భర్తీని తెలంగాణ డిస్కమ్‌లు పూడ్చాల్సి ఉంటుంది. ఇప్పుడు ఈ బకాయిలన్నీ తెలంగాణ డిస్కమ్‌ల పాలిట గుదిబండగా మారాయి. దీనిపై తెలంగాణ డిస్కమ్‌లు 2018లో విద్యుత్తు అప్పిలేట్ ట్రిబ్యునల్(అప్టెల్)ను ఆశ్రయించినా.. ఆ కేసు తేలే దాకా ఇబ్బందులు తప్పేలా లేవు. బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన ఈ తొందరపాటు ఒప్పందాలపై ఇప్పుడు రేవంత్ సర్కారు విచారణ జరిపించనుంది. మరోవైపు.. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్లను వినియోగించుకోవాలా? వదిలేయాలా? అంటూ ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. భద్రాద్రిలో ఒక్కో ప్లాంట్ 270 మెగావాట్ల సామర్థ్యంతో.. మొత్తం నాలుగు ప్లాంట్లు 1,080 మెగావాట్లను ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్లాంట్‌పై అప్పట్లోనే తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ అందుబాటులో ఉన్నా.. సబ్-క్రిటికల్ టెక్నాలజీతో ప్లాంట్ కట్టడంపై నిపుణులు విమర్శలు చేశారు. 4 వేల మెగావాట్ల సామర్థ్యంతో యాదాద్రి ప్లాంట్ ఇంకా నిర్మాణంలోనే ఉంది. ఇక్కడ కూడా భూసేకరణ, టౌన్‌షిప్‌ల నిర్మాణం, సబ్-కాంట్రాక్టుల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈ అంశాలపైనా జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ విచారణ జరపనుంది.

ఫలించిన 15 ఏళ్ల నిరీక్షణ

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల డీఎస్సీ 2008 అభ్యర్థుల హర్షం
- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరిగిందని ఆనందం

హైదరాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ 2008లో అర్హత పొంది, నియామకాలు పొందని అభ్యర్థులకు కనీస వేతనాల పద్ధతిలో ఉద్యోగాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తాము 15 ఏళ్లుగా పడుతున్న కష్టాల నుంచి ప్రభుత్వ ప్రకటనతో ఉపశమనం కలిగిందన్నారు. మంగళవారం సచివాలయంలోని మీడియా పాయింట్ వద్ద అభ్యర్థులు, అసోసియేషన్ ప్రతినిధులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... దశాబ్దంనర కాలంగా ఎదురుచూపులు నేడు ఫలించాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో తమకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి, తమకు కాంట్రాక్ట్ పద్ధతిలో అయినా ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకొచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తమకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశంతో పాటు ఇతర అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. త్వరగా విధివిధానాలు ప్రకటించాలని వారు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 'డీఎస్సీ 2008 అసోసియేషన్' అధ్యక్షుడు ఉమామహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మాకు ఉద్యోగాలు ఇవ్వండి

- డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ టీచర్ల మొర
- వేర్వేరు సమస్యలపై 'ప్రజావాణి'కి 1470 అర్జీలు



పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న బాలుడు గౌతమ్

సికింద్రాబాద్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): తమకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలంటూ డీఎస్సీ 1998లో అర్హత సాధించిన ఉపాధ్యాయులు ప్రభుత్వానికి మొర పెట్టుకున్నారు. 1998 డీఎస్సీలో నియామక ప్రక్రియ లోపభూయిష్టంగా జరిగిందని, ఎన్నికలు రావడంతో 1999లో డీఎస్సీ ప్యానల్‌ను రద్దు చేశారన్నారు. దాంతో డీఎస్సీ-98లో క్వాలిఫై అయిన అభ్యర్థులు ఉద్యోగావకాశాలు కోల్పోయారని తెలిపారు. ఈ మేరకు ప్రజాభవన్‌కు తరలివచ్చిన పలువురు అభ్యర్థులు ప్రజావాణిలో అర్జీ పెట్టుకున్నారు. ఇదే కాదు.. రేషన్ కార్డులు, పెన్షన్లు, ధరణి సమస్యలు, ఉద్యోగాలు, వైద్యంతోపాటు వేర్వేరు సమస్యలపై ప్రజావాణికి మంగళవారం 1,470 అర్జీలు వచ్చాయి. ఇందులో రెవెన్యూ పరమైన సమస్యలు 327, ఇంటి కోసం 251, పంచాయతీరాజ్ విభాగానికి 200, మైనార్టీ వెల్ఫేర్ సంబంధించి 145అర్జీలు ఉన్నాయి. ఆయా దరఖాస్తులను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జీ.చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి దివ్య, ఇతర అధికారులు ప్రజలను స్వీకరించారు. సంబంధిత విభాగాల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాగా, పుట్టుకతో అంగవైకల్యంతో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేయాలని నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన దండు గౌతమ్ (13) దరఖాస్తు చేసుకున్నాడు. ఆరో తరగతి విద్యార్థి అయిన గౌతమ్ లేచి నిలబడాలన్నా, కూర్చోవాలన్నా ఇతరులపై ఆధారపడే స్థితిలో ఉన్నాడు. అలాగే, రైలు ప్రమాదంలో తగిలినగాయాల వల్ల తన కాలు, చెయ్యి పని చెయ్యడం లేదని, ఆర్థిక సమస్యల్లో ఉన్న కుటుంబాన్ని పోషించుకునేందుకు తనకు ఉద్యోగం ఇప్పించాలని నాంపల్లి నేతాజీనగర్‌కు చెందిన జి.శశికాంత్ దరఖాస్తు చేసుకున్నారు. ఉప్పల్‌కు చెందిన పలువురు వృద్ధ మహిళలు తమకు పెన్షన్ మంజూరు చేయాలని, అంబర్‌పేటకు చెందిన పలువురు మహిళలు రేషన్ కార్డు కోరుతూ అర్జీలు పెట్టారు. కాగా, తమ ఉద్యోగాన్ని క్రమబద్ధీకరించాలని, వేతనాన్ని రూ.19,500కు పెంచాలని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న పార్ట్ టైమ్ స్వీపర్లు అర్జీ చేసుకున్నారు. గత ప్రభుత్వం తీరు వల్ల 1500 మంది అభ్యర్థులు ఉద్యోగాలు లేక అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన జూనియర్ లైన్‌మెన్లు అభ్యర్థించారు. బేగంపేట్‌లోని ఈశ్వరీయ విశ్వ విద్యాలయ కేంద్రంలో నిర్వహించే ఆధ్యాత్మిక తరగతులకు తమ ను రానివ్వడం లేదంటూ పలువురు మహిళలు ఫిర్యాదు చేశారు.



అంటువ్యాధుల నివారణ కోసం నిర్మించబోయే ప్రయోగశాల భూమిపూజలో పాల్గొన్న వివిధ రంగాల ప్రముఖులు

అంటువ్యాధుల నివారణకు ప్రయోగశాల

- 25 కోట్లతో ఐఐపీహెచ్ ఆవరణలో ఏర్పాటు
- హిమాయత్‌సాగర్‌లో భూమిపూజ
- భవిష్యత్‌లో పలు పరిశోధనలు

రాజేంద్రనగర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అంటువ్యాధుల నుంచి ప్రజలను కాపాడేందుకు హిమాయత్‌సాగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్(ఐఐపీహెచ్) ఆవరణలో రూ.25 కోట్లతో ప్రయోగశాల(సైరస్ పూనావాలా సెంటర్ ఫర్ ఇన్‌ఫెక్షియస్ డిసీజెస్ అండ్ పాండమిక్ ప్రిపేర్డ్‌నెస్) నిర్మించనున్నట్లు ఐఐపీహెచ్ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ మధుబాల రెంటల తెలిపారు. ఈ సెంటర్‌కు భూమిపూజను విల్లో పూనావాలా ఫౌండేషన్ సీఈవో జస్వీందర్ నారంగ్, ఇంటర్నేషనల్ పబ్లిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ సి. శ్రీనివాస రాజు, ఐఐపీహెచ్ చీఫ్ మెంటార్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ ప్రొఫెసర్ సంజయ్ జోడెపె, యూఎస్‌ఏకు చెందిన డాక్టర్ అనిల్ కౌల్‌తో కలిసి మంగళవారం నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ సెంటర్ అంటువ్యాధులను ఎదుర్కోవడానికి అంకితమైన మార్గదర్శక కేంద్రంగా పనిచేస్తుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలను సూచించడంలో ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా కిమ్స్ ఫౌండేషన్ రీసెర్చ్ సెంటర్ వారు క్యాన్సర్ స్క్రీనింగ్ ఎక్స్‌ప్రెస్ పేరుతో సుమారు రూ.10 కోట్ల విలువ చేసే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే బస్సును ఐఐపీహెచ్‌కు బహూకరించారు. ఈ బస్సులో ఇక మీదట గ్రామాల్లో తిరుగుతూ మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

మూడు బోర్లు వేసి అప్పుల పాలై రైతు ఆత్మహత్య

- మెదక్ జిల్లాలో కిష్టాపూర్‌లో ఘటన
- విద్యుదాఘాతంతో మహిళా రైతు, ఎలక్ట్రీషియన్ మృతి

చేగుంట, అడ్డగూడూరు, కోదాడ రూరల్, మార్చి 12: చేతికొచ్చే సమయంలో పంట ఎండిపోకూడదని మూడు బోర్లు వేయించినా చుక్క నీరు రాకపోగా.. అప్పుల పాలవ్వడంతో కలత చెందిన ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. మెదక్ జిల్లా చేగుంట మండల పరిధి కిష్టాపూర్‌కు చెందిన కుర్మ స్వామి(30) అనే రైతు తన పొలంలోని చెట్టుకు మంగళవారం ఉరి వేసుకుని మరణించాడు. కుర్మ స్వామి తనకున్న నాలుగు ఎకరాలలో వరిసాగు చేస్తున్నారు. పంటను కాపాడుకునేందుకు మూడు బోర్లు వేశారు. బోర్లు వేసేందుకు, పంట సాగుకు సుమారు నాలుగు లక్షల అప్పు చేశారు. నీళ్లు రాక పొలం ఎండిపోగా, అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుర్మ స్వామికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా, పొలంలో కింద పడి ఉన్న 11కేవీ త్రీఫేజ్ మెయిన్ వైరును తొక్కి విద్యుదాఘాతానికి గురై యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం జానకీపురం గ్రామానికి చెందిన బోనాల లక్ష్మి(40) అనే మహిళా రైతు ప్రాణాలు కోల్పోయారు. లక్ష్మి రోజు మాదిరిగా మంగళవారం సాయంత్రం పొలంకు వెళ్తున్న క్రమంలో ప్రమాదానికి గురయ్యారు. ఇక, సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన షేక్ జానీమియా(35) అనే ఎలక్ట్రీషియన్ తన ఇంట్లో తెగిన విద్యుత్ తీగకు మర్మమతుల చేస్తూ విద్యుదాఘాతానికి గురై మరణించాడు.

రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో 4,356 అధ్యాపక పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

- కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో నియామకం
- నోటిఫికేషన్ జారీ.. 16న వాక్ ఇన్ ఇంటర్వ్యూలు
- నాణ్యమైన విద్యే లక్ష్యం: మంత్రి దామోదర

పోస్టులు	ఖాళీల సంఖ్య	వేతనం (రూ.లలో)
ప్రొఫెసర్	498	1,90,000
అసోసియేట్ ప్రొఫెసర్	786	1,50,000
అసిస్టెంట్ ప్రొఫెసర్	1459	1,25,000
సీనియర్ రెసిడెంట్స్	1201	92,575
ట్యూటర్స్	412	55,000

హైదరాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 26 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అధ్యాపకుల కొరత తీర్చేందుకు రేవంత్ రెడ్డి సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. 2021 అక్టోబరు నుంచి ఖాళీగా ఉన్న 4,356 టీచింగ్ పోస్టులను కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ చేయాలన్న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ జీవో ఎంఎస్ నం.98 విడుదల చేసింది. ఇందులో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్యూటర్, సీనియర్ రెసిడెంట్ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీతో ఏటా సర్కారుపై అదనంగా రూ.634 కోట్ల భారం పడుతుందని మంత్రి తెలిపారు. మెడికల్ కాలేజీల్లోని అధ్యాపకుల నియామకాలన్నీ జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీల ద్వారా సత్వరమే చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో వైద్య కళాశాలల బలోపేతం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. జాతీయ వైద్య కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన విద్య అందించడానికి పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. కాగా, కాలేజీల వారీగా పోస్టుల వివరాలను ఆయా కాలేజీల వెబ్‌సైట్లలో పొందుపర్చారు. కాలేజీల వెబ్‌సైట్ల వివరాలు డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్‌లో (htpps://dme.telangana.gov.in) ఉన్నాయి. అన్ని కాలేజీల్లో ఈ నెల 16న వాక్-ఇన్-ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. అర్హతలున్న అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు.

లోక్‌సభ ఎన్నికలకు ఖర్గే దూరం!

- ఒక నియోజకవర్గానికే పరిమితం కాదలుచుకోలేదు: ఏఐసీసీ చీఫ్
- దేశవ్యాప్తంగా దృష్టి పెడతానని వెల్లడి
- గుల్బర్గా నుంచి అల్లుడిని దింపే చాన్స్

న్యూఢిల్లీ, మార్చి 12: ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున ఖర్గే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండే అవకాశం కనిపిస్తోంది. ఈ ఎన్నికలు అత్యంత కీలకమని, పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. తాను కూడా పోటీ చేస్తే ఒక నియోజకవర్గంపైనే దృష్టి పెట్టి, అక్కడే పరిమితం కావాల్సి ఉంటుందని ఖర్గే అభిప్రాయపడ్డారు. అయితే, పార్టీ వర్గాలు మాత్రం ఆయన పోటీ చేయాలని కోరుకుంటున్నాయి. ఈ ఎన్నికలను వదులుకోకూడదని, పోటీలో ఉండే పార్టీని ముందుండి నడిపించాలని వారు చెబుతున్నారు. కానీ, వీరి వాదనను ఖర్గే తోసిపుచ్చుతున్నారు. "రానున్న ఎన్నికలు అత్యంత కీలకం. పార్టీ చీఫ్‌గా ఒకే నియోజకవర్గానికి పరిమితం కాలేను. దేశవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలపైనా దృష్టిపెట్టాల్సి ఉంది" అని ఖర్గే తెలిపారు. కర్ణాటకలోని గుల్బర్గా నియోజకవర్గం నుంచి ఖర్గేని రంగంలోకి దింపాలని గత వారం జరిగిన సమావేశంలో నేతలు ఏకగ్రీవంగా భావించారు. ఈ నేపథ్యంలో ఆయన పేరును జాబితాలోనూ చేర్చారు. అయితే, ఖర్గే పోటీకి దూరంగా ఉండి, ఈసారి తన అల్లుడు రాధాకృష్ణన్ దొడ్డమానిని బరిలో నిలపాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. గుల్బర్గా నియోజకవర్గం నుంచి వరుసగా రెండుసార్లు విజయం సాధించిన ఖర్గే 2019 ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. అప్పటి నుంచి ఆయన రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పెద్దల సభలో విపక్ష నాయకుడిగా కూడా వ్యవహరిస్తున్నారు. మరో నాలుగేళ్లు ఆయన పదవీ కాలం ఉంది. ప్రస్తుతం ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే సిద్దరామయ్య మంత్రి వర్గంలో కేబినెట్ మంత్రిగా ఉన్నారు. తొలుత ప్రియాంక్‌ను పార్లమెంటు బరిలో నిలపాలని అనుకున్నా.. తర్వాత ఈ నిర్ణయాన్ని పార్టీ వెనక్కి తీసుకుంది. ఇదిలా వుంటే, ఖర్గే కనుక పోటీ చేయకపోతే, ఏఐసీసీ అధ్యక్షులుగా ఉండి ఎన్నికలకు దూరంగా ఉన్న వారిలో ఈయనే తొలి నాయకుడు అవుతారు.



262 మంది గైర్హాజరు

ఏసీసీ, మార్చి 12: జిల్లాలో మంగళవారం నిర్వహించిన ఇంటర్ పరీక్షకు 262 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం పరీక్షకు జనరల్‌లో 5,598 మంది విద్యార్థులకు గాను 5,367 మంది హాజరయ్యారు. ఒకేషనల్‌లో 1,125 మందికి 1,094 మంది హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 25 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డీఐఈవో శైలజ తెలిపారు.



ఇఫ్తార్ | 6:26 బుధవారం
సహర్ | 5:04 గురువారం

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమయ్యేనా?



- రెండేళ్లుగా డీఏకు నోచుకోని వైనం
- సెకండరీ గ్రేడ్ టీచర్ల బదిలీలకూ కలగని మోక్షం
- పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తే మరింత జాప్యం
- ఏప్రిల్ 23తో ముగియనున్న విద్యా సంవత్సరం
- అప్పటిలోగా చర్యలు చేపట్టాలంటున్న సంఘాల నాయకులు

మంచిర్యాల, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోవడం లేదు. గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్ల సకాలంలో జీతాలు రాకపోవడం, పెండింగ్ బిల్లులు పేరుకుపోవడంతో నిరాశ నిస్పృహల్లో ఉన్నారు. కొత్త ప్రభుత్వ హయాంలో గత మూడు నెలలుగా సక్రమంగా వేతనాలు అందుకుంటున్నారు. కాగా ఇతర అంశాల్లో మాత్రం ఇంకా పరిష్కారం దిశగా కృషి చేయక పోవడంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. మరోవైపు పీఆర్సీపైన కమిటీ వేయక పోవడం, గత పీఆర్సీ బకాయిలు నిలిచి పోవడం, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, సరెండర్ సెలవులు, మెడికల్ తదితర ఆర్థికపరమైన బిల్లులు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న కారణంగా ఆర్థిక ఇబ్బందులకు గురికాక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి.

ఏడాదికి రెండు..

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వ పరంగా ఏడాదికి రెండు డీఏ (కరువు భత్యం)లు ప్రకటించవలసి ఉంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు నాలుగు డీఏలు ప్రకటించాల్సి ఉండగా, ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయడం లేదనే ఆరోపణలున్నాయి. జూలై 2022, జనవరి 2023, జూలై 2023 మూడు విడుతలుగా డీఏ మంజూరు కావలసి ఉంది. కాగా ఈ సంవత్సరం జనవరికి సంబంధించి కూడా మరో డీఏ విడుదల కావలసి ఉంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం పరిధిలోని ఉద్యోగులకు ఎప్పటికప్పుడు డీఏలు మంజూరు చేస్తున్నారు. మరో డీఏ త్వరలో విడుదలయ్యే అవకాశం ఉండగా, రాష్ట్రంలోని గత ప్రభుత్వం మూడు డీఏలను పెండింగులో ఉంచడం వల్ల ఇబ్బందులు తప్పడం లేదు. ఈ కారణంగా ముఖ్యంగా పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పెరిగిన ధరలకు అనుగుణంగా రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు కరువు భత్యం చెల్లించాల్సి ఉండగా, ఏకంగా రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వ అలసత్వంతో..

రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వంతో డీఏ మంజూరులో జాప్యం చేసిన కారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు అది అందకుండా పోయింది. ప్రస్తుతం కొత్త ప్రభుత్వమైన చెల్లిస్తుందేమోనన్న ఆశతో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉన్నారు. కాగా త్వరలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉంది. ఒకసారి కోడ్ అమల్లోకి వస్తే.. ఆ సమయంలో ఎలాంటి బిల్లుల చెల్లింపునకు అవకాశం ఉండదు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ పూర్తికాగానే పంచాయతీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున ఇప్పట్లో ఇక డీఏలతో పాటు ఏ రకమైన బిల్లుల మంజూరుకు అవకాశమే ఉండదు. మరోవైపు సంఘాలతో సంప్రదింపులు లేకుండా హడావుడిగా ఐఆర్ (మధ్యంతర భృతి) 5 శాతం ప్రకటించడం కూడా ఉద్యోగ, ఉపాధ్యాయులను నిరాశకు గురి చేసినట్లయింది. ఈ క్రమంలో కోడ్ అమల్లోకి రాక ముందే కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బదిలీలు జరిగినప్పటికీ..

ఈ మధ్యకాలంలో స్కూల్ అసిస్టెంట్ టీచర్ల బదిలీలు జరిగినప్పటికీ ప్రత్యామ్నాయం లేనందున పాత పాఠశాలల్లోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఉంది. ట్రాన్స్‌ఫర్లలో భాగంగా ఆప్షన్ల ద్వారా కోరుకున్న చోటుకు, ఇతర పాఠశాలలకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీ అయినప్పటికీ కొత్త ప్రాంతానికి వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో బదిలీలు జరిగినా పాత స్థానాల్లోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఉపాధ్యాయులు తీవ్ర నిరాశ్యంలో మునిగి పోయారు. ఇదిలా ఉండగా ఏప్రిల్ 23తో ఈ విద్యాసంవత్సరం ముగియనుంది. కనీసం ఆ లోపైనా బదిలీ అయిన స్థానాల్లో విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. మరోవైపు సెకండరీ గ్రేడ్ టీచర్లకూ ట్రాన్స్‌ఫర్లు చేపట్టాలనే విజ్ఞప్తులు కూడా ఉన్నాయి.

స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలి..

పోకల వెంకటేశ్వర్లు, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు



జీవో 317 ద్వారా ఎంతోమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు స్థానికతను కోల్పోయి, తీవ్రంగా నష్టపోయారు. స్థానికతను కోల్పోవడం ద్వారా కుటుంబాలకు దూరమై అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే తగిన నిర్ణయం తీసుకోవాలి. స్థానికతను కోల్పోయిన వారికి తిరిగి ఆ స్థానాలను కేటాయించాలి. అలాగే ట్రాన్స్‌ఫర్లలో భాగంగా ఇతర చోట్లకు బదిలీ అయిన వారిని కొత్త ప్రాంతాలకు వెంటనే వెళ్లేలా అవస రమైన చర్యలు చేపట్టాలి. డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల నియా మకం చేపట్టి పాఠశాలల్లో టీచర్ల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి.

● సంక్షిప్తం..

● చెన్నూరు: పట్టణంలో ఓ దినపత్రికకు విలేకరిగా పని చేస్తున్న వెంకటరాజంపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసినట్లు సీఐ రవీందర్ తెలిపారు. సోమవారం రాత్రి ప్రెస్‌క్లబ్‌లో ఉన్న వెంకటరాజం వద్దకు వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేయగా ఆయనకు గాయాలయ్యాయని తెలిపారు.

● భీమారం: రైతులు పశువుల పెంపకంలో అధికారుల సూచనలు పాటించాలని మండల పశువైద్యాధికారి రాకేశ్ శర్మ సూచించారు. మండలంలో మంగళవారం గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమాన్ని జగిత్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.

● బెల్లంపల్లి: పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి గోడను ఆనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగాయి. వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా సరఫరాను నిలిపివేశారు. ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు.

● మందమర్రి టౌన్: మందమర్రి సర్కిల్ పరిధిలో రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని మానుకోవాలని, సత్ప్రవర్తనతో ఉంటే కేసులు ఎత్తి వేస్తామని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు. రెండు రోజులుగా మందమర్రి పోలీసు స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు.

● దండేపల్లి: దండేపల్లి ఎస్సైగా స్వరూప్‌రాజ్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పని చేసిన నరేష్ రామగుండం సీసీఎస్‌కు బదిలీ అయ్యారు.

● జన్నారం: జన్నారం మండల ఆర్‌ఎంపీ కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా సారంగపాణి, అధ్యక్షుడిగా ప్రకాష్‌రావు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, కరీం, రాజన్న ఎన్నికయ్యారు. ప్రధానకార్యదర్శిగా నవీన్, సహాయకార్యదర్శిగా రాజు, కార్య దర్శులుగా సురేష్, బ్రహ్మచారి, కోశాధికారిగా సతీష్, ఉపకోశాధికారిగా అంజన్న, సలహాదారులుగా వెంకటేశ్వర్‌గౌడ్, భీమయ్య, యాజాజోద్దీన్, రామస్వామిని ఎన్నుకున్నారు.

● ఏసీసీ: మిస్టర్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపికైన కొలిపాక వెంకటేశ్వర్లు అనే క్రీడాకారుడికి కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు రూ. 25 వేలను ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేష్, కౌన్సిలర్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

● మందమర్రిరూరల్: ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఏపీవో రజియా సుల్తానా సూచించారు. పొన్నారం, వెంకటాపూర్ గ్రామాల్లో ఉపాధి సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు

● రామకృష్ణాపూర్: వెంకటా పూర్, ఎమ్మెల్యే కాలనీలలోని ప్రభుత్వ పాఠశాలలో తెలం గాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కుర్చీలను వితరణ చేశారు. కార్యక్ర మంలో అటవీ అభివృద్ధి సంస్థ ప్లాంటేషన్ మేనేజర్లు జి సురేష్‌కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

● బెల్లంపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వడం హర్షణీయమని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు రేణికుంట్ల శ్రీనివాస్, కోశాధికారి కొడిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 12: జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్ కార్యాయలంలో మంగళవారం అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్అండ్ఆర్ ప్రత్యేక ఉప పాలన అధికారి చంద్రకళతో కలిసి ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈఈఎంలో ఖర్చుల పరిశీలకులు, సహాయ పరిశీలకులు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్, అకౌంటింగ్ బృం దాలు, మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీల ద్వారా ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షించను న్నామని చెప్పారు. అధికారుల ఎన్నికల ఫిర్యాదులపై స్పందించాలని, నగదు, మద్యం పంపి ణీపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. కలెక్టరేట్‌లో 1950 కంట్రోల్ రూం ఏర్పాటు చేశా మని అన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాజకీయ పార్టీల సమావేశాలను రికార్డు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచార సమయంలో ఎంసీఎంసీ అనుమతి పొందాలని సూచించారు. కార్యక్ర మంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

బదిలీపై వెళ్లిన మున్సిపల్ కమిషనర్ సస్పెన్షన్

నస్పూర్, మార్చి 12: నస్పూర్ మున్సిపల్ కమిషనర్‌గా పని చేసి బదిలీపై వెళ్లిన తన్నీరు రమేశ్ (ప్రస్తుతం సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపాలిటీ) ను సస్పెండ్ చేస్తూ మంగళవారం సీడీఎంఏ హైదరాబాద్ ప్రధాన కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. కమిషనర్ రమేశ్ బదిలీపై వెళ్తూ రాత్రికి రాత్రే తొమ్మిది ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడమే ఆయనపై వేటుకు కారణమైంది. గత నెల 13న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ల బదిలీల్లో భాగంగా నస్పూర్‌లో పని చేస్తున్న రమేశ్‌ను సిద్దిపేట జిల్లా చేర్యాలకు బదిలీ అయ్యారు. అయితే ఆయన అనారోగ్య సమస్యల కారణంగా కమిషనర్ ఫిబ్రవరి 5 తేదీ నుంచి 14వ తేదీ వరకు మెడికల్ లీవులో ఉన్నారు. ఇంతలో రాష్ట్ర వ్యాప్తంగా కమిషనర్ల బదిలీ ఉత్తర్వులు జారీ కావడంతో సెలవుపై ఉండగానే హడవిడిగా 14వ తేదీన తొమ్మిది ఇళ్లకు నిర్మాణ అనుమతులు జారీ చేయడం వివాదంగా మారింది. తొమ్మిది గృహాలకు ఇచ్చిన అనుమతుల్లో ఏడు గృహాలకు టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ (టీపీఎస్) ఆమోదం తెలిపారు. మిగిలిన రెండు దరఖాస్తులు వివిధ లోపాల కారణంగా టీపీఎస్ ఆమోదించలేదని విచారణలో తేలింది. రాత్రికి రాత్రే సెలవులో ఉండగానే అన్నింటికి కమిషనర్ అనుమతులు ఇచ్చేశారు. మరుస టి రోజున విషయం బయటకు రావడంతో. పత్రికల్లో కథనాలు రావడంతో స్పందించిన మున్సిపల్ అధికారులు వరంగల్ ఆర్‌డీఎంఏ 19న విచారణ జరిపారు. సెలవులో ఉండి అనుమతులు ఇవ్వడం, టీపీఎస్ ఆమోదించని రెండు దరఖాస్తులను కూడా కమిషనర్ ఆమోదించినట్లు గుర్తించారు. దీంతో ఉన్నధికారులు విచారణ నివేదికను హైదబాబాద్ సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్‌కు పంపగా పరిశీలించి రమేశ్‌ను సస్పెండ్ చేశారు. తిరిగి ఉత్తర్వులు వచ్చే వరకు ముందస్తు అనుమతి లేకుండా సస్పెన్షన్ పరిధిలో ప్రధాన కార్యాలయం విడిచి వెళ్లరాదంటూ ఆదేశించారు.



తన్నీరు రమేశ్

బ్రిడ్జి, రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలి

- సీపీఎం ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకుల పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

భీమారం, మార్చి 12: మండలంలోని జోడు వాగుల సమీపంలో అధ్వాన్నంగా ఉన్న బ్రిడ్జి, రోడ్డు నిర్మాణాలను వెంటనే చేపట్టాలని సీపీఎం ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు మంగళవారం జోడువాగు బ్రిడ్జి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. దీంతో పాటు రోడ్డుకిరువైపులా విపరీతమైన దుమ్ములేవడం వల్ల వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కొంత మంది గాయపడితే మరికొందరు మృతిచెందుతున్నారన్నారు. ఎనిమిదేళ్లుగా మధుకాన్ కంపెనీ సంస్థ బ్రిడ్జి నిర్మించడంలో విఫమలైందని విమర్శించారు. గతంలో ఇదే ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం, రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే జాతీయ రహదారిపై సెంట్రల్ లైట్లు వెలగడం లేదని, అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు చందు, రాజేశ్వరి, చంద్రన్న, సమ్మక్క, దుంపల రంజి త్, కుల, ఆదివాసీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భూములు ఇవ్వబోం

- గ్రీన్‌ఫీల్డ్ హైవే విస్తరణ బాధితుల ఆందోళన
- ఆర్డీవోకు వ్యతిరేకంగా నినాదాలు
- జాతీయ రహదారిపై బైఠాయింపు

ఏసీసీ, మార్చి 12: కొత్తగా కేంద్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఫోర్ లైన్ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు తమ భూములు ఇవ్వబోమని లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల ప్రజలు, భూముల పట్టాదారులు అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి వంద మందికి పైగా పట్టాదారులు, మహిళలు వచ్చి ఆందోళన చేపట్టారు. ఆర్డీవో గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో పోయే భూముల పట్టాదారులకు నోటీసులు ఇవ్వడంతో వారంతా ఉదయం పది గంటలకే ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. దాదాపు గంటన్నర పాటు వేచి చూసినప్పటికీ ఆర్డీవోను కిందిస్థాయి అధికారులు కలవనివ్వలేదని, మంచినీరు కూడా ఏర్పాటు చేయలేదని, ఎండలో ఉన్నామని అసహనాని కి గురయ్యారు. ఈ క్రమంలో ఆర్డీవో కార్యాలయంలోకి చొచ్చుకు వెళ్లేందు కు ప్రయత్నించిన పట్టాదారులను పోలీసులు అదుపు చేశారు. ఆర్డీవో ఆదేశాల మేరకు కేవలం నలుగురు, ఐదుగురిని మాత్రమే ఆర్డీవోను కలిసేందుకు అనుమతిస్తామని పోలీసులు తెలపడంతో అసహనం వ్యక్తం చేశారు. 70 మంది వరకు పట్టాదారులకు నోటీసులు ఇచ్చి కార్యాలయానికి రావాలని పిలిపించారని, తీరా వచ్చాక కొద్దిమందిని మాత్రమే కార్యాలయంలోకి అనుమతిస్తామనడం ఎంత వరకు సమంజసమని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఆర్డీవో కార్యాలయం నుంచి బయటకు వచ్చి తమతో మాట్లాడాలని నినాదాలు చేశారు. అయినాప్పటికీ ఆర్డీవో బయటకు రాకపోవడంతో కార్యాలయం ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై బైఠాయించారు. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు వచ్చి చెప్పినా రోడ్డుపై నుంచి కదలలేదు. అనంతరం ఆర్డీవో రమ్మంటున్నారని సిబ్బంది వచ్చి చెప్పడంతో కార్యాలయంలోకి వెళ్లారు. ఆర్డీవో, నేషనల్ హైవే అథారిటీ గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టు డైరెక్టర్ల సమక్షంలో అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా పట్టాదారులు అందజేశారు. ఇప్పటి వరకు హాజీపూర్, లక్షెట్టిపేట మండలాల్లో రెండు పర్యాయాలు గ్రీన్‌ఫీల్డ్ హైవే అలైన్‌మెంట్ మార్చారని, మొదట ప్రతిపాదించిన అలైన్‌మెంట్ జాతీయ రహదారి వెంటనే గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలన్నారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డ్‌హైవే అనేది బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో పబ్లిక్, ప్రైవేటు పాట్నర్‌షిప్ విధానంలో చేపడుతారని చెప్పారు. మొదటిసారి ప్రతిపాదించిన అలైన్‌మెంట్ ప్రకారం గ్రీన్‌పీల్డ్ హైవే నిర్మిస్తే టోల్‌టాక్స్ రెవెన్యూ ఆశించిన మేర రాదని, అందుకే అలైన్‌మెంట్‌ను మార్చామని చెప్పారు. పట్టాదారులు భూములు ఇవ్వడానికి నిరాకరిం చినప్పటికీ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం ఆగదని తెగేసి చెప్పారు. ఈ సందర్భంగా పట్టాదారులు మాట్లాడుతూ గతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భూములు ఇచ్చామని చెప్పారు. తామంతా పేద రైతులమని, ఉన్న ఈ కాస్తా భూములు గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం లాగేసుకుంటే రోడ్డున పడతామని ఆర్డీవోకు గోడు వెళ్లబోసుకున్నారు. పంట భూముల్లో నుంచి కాకుండా హైవే రహదారి పక్కనే నిర్మించాలని ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. తప్పనిసరై భూములు తీసుకోవాల్సి వస్తే ఇప్పుడున్న మార్కెట్ రేటుకు పది రెట్లు కట్టి ఇవ్వడంతో పాటు నిర్వాసితులకు జీవనోపాధి కల్పించాలని ఆర్డీవోను కోరారు. పట్టాదారుల అభ్యంతరాలు, విన్నపాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఏ నిర్ణయం తీసుకున్నది లిఖిత పూర్వకంగా తెలియపరుస్తానని ఆర్డీవో హామీ ఇవ్వడంతో రైతులు వెళ్లిపోయారు. కార్యక్రమంలో రైతులు పొడేటి శ్రీనివాస్‌గౌడ్, పెట్టెం తిరుపతి, మొగిలి చంద్రమోహన్, ఒడ్నాల శ్యాం, బొల్లం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై బైఠాయించిన పట్టాదారులు

వందశాతం పన్నులు వసూలు చేయాలి

జైపూర్, మార్చి 12: గ్రామపంచాయతీల్లో వంద శాతం ఇంటి పన్నులను సకాలంలో వసూలు చేయాలని, వసూలు చేసిన డబ్బులను చలానా ద్వారా ట్రెజరీలో జమ చేయాలని ఎంపీవో అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు గూగుల్‌మీట్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. డ్రింకింగ్ వాటర్ స్పెషల్ డ్రైవ్‌లో గుర్తించిన మరమ్మతు పనులను ఈ నెల 14లోగా పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీల్లో ఉన్న ఇండస్ట్రీస్ వివరాలను వివరాలను అందజేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉపాధిహామీ పనులు నాణ్యతగా చేపట్టాలి



కూలీలతో మాట్లాడుతున్న డీఆర్‌డీవో కిషన్

కోటపల్లి, మార్చి 12: ఉపాధిహామీలో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎస్ కిషన్ అన్నారు. మంగళవారం మండలంలోని పారుపెల్లి గ్రామంలో ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. చెరువు పూడిక తీత పనులను పరిశీలించిన ఆయన అక్కడి కూలీలతో మాట్లాడారు. వారు చేపడుతున్న పనులు, కూలీల హాజరు, పనిదినాలు, కలుగుతున్న ప్రయోజనం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్న ఆయన కూలీల హాజరు మస్టర్లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆకుల భూమన్న, ఏపీఎం బాలయ్య, ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

హాజీపూర్, మార్చి 12: మండలంలోని గుడిపేట మౌంట్ కార్మెల్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల్లో పరీక్షలంటే భయం పోగొట్టడంతో పాటు వారి మేధోశక్తిని వెలికి తీయడానికి టాలెంట్ టెస్టు నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి కర్ణమామిడి కేజీబీవీ పాఠ శాలకు చెందిన లక్ష్మీప్రసన్న, ద్వితీయ బహుమతి చొక్కానగరంలోని విద్యారణ్య ఆవా సం విద్యాలయంకు చెందిన అశ్విని, తృతీయ బహుమతి మౌంట్ కార్మెల్ స్కూల్‌కు చెందిన హర్షిత, ముల్కల్లలోని జడ్పీహెచ్ఎస్‌కు చెందిన అర్చన టాపర్లుగా నిలిచారు. కేజీబీవీ జిల్లా అధికారి యశోదర, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ సత్యనారాయణల, ప్రిన్సిపాల్ సిస్టర్ ఆల్ఫీలు బహుమతులు అందజేశారు.

పాఠశాలకు కుర్చీలు అందజేత

జైపూర్, మార్చి 12: తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని శెట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంగళవారం కుర్చీలు అందజేశారు. పాఠశాలలకు కావాల్సిన కనీస వసతులు కల్పించడానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబిలిటి కింద అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు సంస్థ ప్లాంటేషన్ మేనేజర్లు సురేష్‌కుమార్, లక్ష్మణ్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు రాధిక, సంస్థ సూపర్ వైజర్ శ్రీనివాస్, వాచర్లు, సిబ్బంది శంకర్, సాయికిరణ్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

దండేపల్లి మార్చి 12: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా సెక్టోరియల్ అధికారి సత్యనారాయణమూర్తి అన్నారు. వెల్గనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు నిర్వహించిన ఫేర్‌వెల్ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ఆందోళన



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

నస్పూర్, మార్చి 12: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి నెలా వేతనాలు చెల్లించాలని, కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే ప్రక్రియను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నస్పూర్‌లోని సమీకృత కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. అంతకు ముందుగా కలెక్టరేట్‌కు ర్యాలీగా తరలివచ్చారు. ప్రధాన ద్వారా ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ బదావత్ సంతోష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భానుమతి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడారు. కేంద్రాల వద్ద బయోమెట్రిక్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నా నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం చెల్లించాలన్నారు. తమ డిమాండ్లను సత్వరమే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఆందోళన తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఆందోళనలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో సమస్యలు పరిష్కరించాలి

బెల్లంపల్లి, మార్చి 12: జిల్లాలోని గ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఆదర్శవర్ధన్ రాజు మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయ కులు రంగ ప్రశాంత్, భరత్‌రెడ్డి, శివ ప్రసాద్, వెంక ట్‌సాయి, రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు ఓటమికి కుంగిపోవద్దు

కాసిపేట, మార్చి 12: క్రీడాకారులు ఓటమికి కుంగిపోవద్దని, మరో సారి గెలుపు కోసం శ్రమించాలని బెల్లంపల్లి ఎఫ్‌డీవో విజయ్‌కుమార్ అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులుగా తాటిగూడెంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు మంగ ళవారం ముగిశాయి. ఈ పోటీల్లో బుగ్గగూడెం జట్టు విజేతగా నిలిచింది. రాంపూర్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. బహుమతి ప్రదానోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. అనంత రం విజేత జట్టుకు రూ. 5 వేల నగదుతో పాటు షీల్డ్, రన్నర్ జ ట్టుకు రూ. 3 వేల నగదు, షీల్డ్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో సుభాష్, డి ప్యూటీ ఎఫ్ఆర్‌వో ప్రవీణ్‌నాయక్, నాయకులు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

డీఈవో ఆకస్మిక తనిఖీ

నెన్నెల, మార్చి 12: నెన్నెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈవో యాదయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, సిలబస్, ఎస్ఎస్‌సీ పరీక్షల ఏర్పాట్లు తదితర అంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అయన వెంట హెచ్ఎం ప్రకాష్‌రావు తదితరులు ఉన్నారు.

కత్తెరసాల మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

చెన్నూరు, మార్చి 12: మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని మండ లంలోని కత్తెరసాల గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆయంలో మూ డు రోజుల పాటు నిర్వహించిన జాతరలో వచ్చిన హుండీ ఆదాయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మంగళవారం లెక్కించారు. రూ. 15.95 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో ముక్త రవి తెలిపారు.